"రమ్య నచ్చిందని కాకినాడ వాళ్ళ దగ్గర్నుంచి ఉత్తరమొచ్చింది" కమలమ్మ ఇచ్చిన కాఫీ అందుకుంటూ అన్నాడు రామదాసు.

"ఎంత మంచి మాట చెప్పారు! ముహూర్తం ఎప్పుడు పెట్టుకుందామన్నారు?" ఆనందంగా అడిగింది ఆవిడ.

"అయ్యో పిచ్చిదానా! పిల్ల నచ్చగానే పెళ్ళి జరిగినట్లేనా? కట్నం కుదరాలి. లాంఛనాలు తేలాలి. ఎన్నున్నాయి?" నిట్టూర్చాడు రామదాసు.

"ఇంతకు ముందు శాస్త్రిగారు ఎనిమిది వేలని చెప్పారు గదా! అయిదు వేలకు ఒప్పుకుంటా పోతుంది. ఒరేయ్ రమేష్! కబుర్లతో కాగితాలు, చేతలతో జేబులు నింపుకుంటారు–చాలామంది."


"చాలామంది కట్నం తీసుకోమని ప్రతిజ్ఞ చేస్తూ ఫొటోలు తీయించుకుంటూ పేపర్లో పేర్లు ఎక్కించుకుంటున్నారు. అలాంటి వాడు ఒక్కడూ తగల్లేదేమిటి మనకు?" రామదాసు మాట కడ్డు వస్తూ కాబోయే బావగారు పేపర్లో కన్పిస్తాదేమోనని పేజీలు తిప్పుతూ అన్నాడు రమేష్.

"పేపర్లో పెళ్ళికొడుకులు దొరికితే ఆడపిల్లల తండ్రి బాధపడట మెందుకురా అబ్బాయ్! ఇప్పుడిన్ని కబుర్లు చెబుతున్నావ్ రేపు నువ్వు ఏం చేస్తావో?"

"రమేష్‌కి మనం కట్నం తీసుకోవద్దండి. ఒక్క పిల్లకే మనమింత బాధ పడ్తుంటే ఇంటి నిండా ఆడపిల్లలు వున్న వాళ్ళు ఇంకెంత కుమిలి పోతున్నారో అనిపిస్తుంది." కమలమ్మ కొడుకును వెలకట్టి అమ్మటానికి ఇష్టపడనట్లుగా అన్నది.

"భేష్ కమలా! ప్రతి ఇల్లాలు నీలా ఆలోచించి వరుడి తల్లిగా తమ బాధ్యత ఏమిటో గుర్తిస్తే కన్నెపిల్లల కథలన్నీ సుఖాంతమవుతాయి" రమేష్ చేతిలోంచి పేపరందుకుంటూ అన్నాడు రామదాసు.

# వెలుగు బాటలు




రేమో అడగండి. పైన ఇంకా లాంఛనాలంటారు. పెళ్ళి చెయ్యటానికి మనకింకో అయిదారు వేలైనా కావాలి. వీటన్నిటికి కలిపి ఎన్ని వేలు కావాలో? ఎక్కడ్నించి తేవాలో?" ఆడపిల్ల తల్లి ఆందోళనగా అన్నది.

"మా ఆఫీసరు సెలవిస్తే పెళ్ళి అన్ని విషయాలు అడిగి ఆ వివరాలన్నీ కనుక్కొని వస్తాను. కట్నం నాలుగయిదు వేల కంటే యివ్వలేమని చెప్తాను. ఏం కమలా?" సాభిప్రాయంగా ఆమె వైపు చూశాడు రామదాసు.

"అంతేనండీ! అంతకు మించి మనం తూగలేం. కాకపోతే ఇంకొకటి చూసుకోవచ్చు." ఈ సంబంధం నిశ్చయం కాదేమోనన్న నిరాశా, ఇంకోటైనా కుదరకపోతుందా అన్న ఆశ–ఆమె స్వరంలో విన్పించాయి.

"నాన్నా! ఆంటీ డౌరీ ఆక్టు వచ్చిందన్నారుగా! అమరేంద్రగారు పెద్ద బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తూ వరకట్నాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆయన మీద మనం కేసు పెడితే...." ఇంటరు పరీక్షలు వ్రాసి సెలవుల్లో డైలీ పేపర్లు తిరగేస్తున్న రమేష్ అన్నాడు.

రామదాసు నవ్వాడు.

"దానివల్ల మీ అక్కకి ఈ జన్మలో పెళ్ళి చెయ్యలేను. కాని ఆ అమరేంద్రకు ఇంకా ఎక్కువ వరకట్నంతో రేపీపాటికి పెళ్ళయి

తన హిప్పీ క్రాప్‌ని దువ్వుకొని మరోసారి అద్దంలో చూసుకుంటూ—"నేను మా ఫ్రెండ్స్‌తో కలిసి సినిమాకు వెళ్తున్నాను. అక్కతో చెప్పండి." గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళబోయాడు రమేష్. చటుక్కున ఆగి, వస్తున్న రమ్య వంక చూసి నవ్వాడు.

"కంగ్రాచ్యులేషన్స్" రమ్య చేతిని పట్టుకొని ఊపుతూ అన్నాడు రమేష్.

"ఎందుకురా?" ఆశ్చర్యంగా అన్నది రమ్య.

"అమరేంద్రగార్కి నువ్వు నచ్చావుట. కాకినాడ నుంచి ఉత్తరమొచ్చిందని నాన్నగారు చెప్పారు." క్షణం సేపు సిగ్గుగా అంతకు మించి సంతోషంగా ఉన్నట్టు అనిపించింది రమ్యకు. కాని తన అందం పెళ్ళికొడుకుల చేత గుర్తింపబడి కూడా ప్రయోజనం లేకపోవటం గుర్తుకొచ్చి రమ్యలోని ఆనందం ఆవిరైపోయింది. నెమ్మదిగా తల త్రిప్పి రమేష్ వంక చూసింది. అక్కను ఆలోచనలకు వదిలి అక్కడ్నించి ఎప్పుడో పరిగెత్తాడు రమేష్. లోపలకు వస్తున్న రమ్యను చూసి నవ్వుతూ పెళ్ళి వారి వార్త చెప్పింది కమలమ్మ. ముద్దుల మూట గట్టే ఆడపిల్ల కంటె బరువైన కట్నం మూటే కావాలి చాలామందికి. ఆ విషయం కమలమ్మకు తెలుసు. అయినా మభ్య పరుచుకొని, కూతురు పెళ్ళి కుదిరినట్లే భ్రమ పడ్తున్న తల్లిని చూస్తే జాలేసింది రమ్యకు. కాకినాడ వెళ్ళబోతూ రమ్యను దగ్గరికి పిలిచాడు రామదాసు.

"తల్లీ! నీకు అతను నచ్చినట్టేగా? కట్నం విషయం కనుక్కొచ్చి కన్యాదానం చేసి మా బాధ్యత తీర్చుకుంటాము." రమ్య తల మీద చేయి వేసి ఆదరంగా అడిగాడు. చప్పున కళ్ళు చెమ్మగిల్లాయి రమ్యకు. తల దించుకొని మౌనంగా నుంచుంది.

"నే వెళ్ళి వస్తాను కమలా! పిల్లలు జాగ్రత్త!"

"క్షేమంగా వెళ్ళి లాభంగా రండి." మనసులో దేవుడ్ని ప్రార్థించుకుంటూ ఆవిడ నవ్వుతూ చెప్పింది.

ఆనందానికి ప్రతిరూపంగా ఉత్సాహమే ఊపిరిగా తిరిగి వచ్చాడు రామదాసు.

ఆయనేం చెప్పకుండానే ఆ శుభవార్త అందరికీ అర్థమయింది. అయినా ఆయన నోటి వెంట వినాలని ఆత్రుతగా చూస్తూ నుంచున్నారు. రామదాసు అదేమీ పట్టించుకోకుండా "రమేష్! నీకు కాజాలు తెచ్చాను. కాకినాడకు కాజాలకు అవినాభావసంబంధముందంటారు. తిని చూడు—ఎలా వున్నాయో?" అంటూ స్వీట్స్ పెట్టెను రమేష్ కందించాడు.

"కమలా! నీకు పుల్లేటికుర్రు జరీ చీరె తెచ్చాను. చూడు. నీకు నచ్చుతుందో లేదో?" జరీ చీరెను భార్య కందిస్తూ అన్నాడు, రామదాసు.

"అమ్మా రమ్యా! నీకు...."

"అమరేంద్రను తీసుకొచ్చారు అంతేనా....?" అణచుకోలేక అడిగాడు రమేష్.

"కట్నం ఎంతన్నారండీ? ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందామన్నారు? పిల్లకు ఏం నగలు చేయిస్తామన్నారు? ఎన్ని పట్టు చీరలు పెడతామన్నారు?" కమలమ్మ ఇంక ఆగదల్చుకోలేదు. అడగదల్చుకున్నవన్నీ హడావుడిగా అడిగేసింది ఆవిడ.

"అంత కంగారెందుకు కమలా? నెమ్మదిగా చెప్తానుగా?"




"ఇది నానుస్తూ చెప్పే విషయంటండీ? త్వరగా చెప్పక" కొంచెం కోపంగా అన్నది ఆవిడ.

"అవును నాన్నా! అమరేంద్రగారి ధర ఎంతో చెప్పండి చాలు, ప్లీజ్" కాజాలు తీసి అందరి చేతుల్లో పెడ్తూ అన్నాడు రమేష్.

ఆయన రమ్యవంక చూశారు. కాజాను తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది రమ్య.

"కట్నం నాలుగు వేలు చాలుట. మన పిల్ల బాగా నచ్చిందిట అతనికి..." తలుపు చాటు నుంచి వింటున్న రమ్య చప్పున కాజాను నోట్లో వేసుకుంది. నోరంతా తియ్యగా అయింది. మనసంతా తియ్యటి తృప్తితో నిండిపోయింది.

"నాలుగు వేలతో సరిపెడ్తారా? ఇంకా లాంఛనాలంటారా? అన్నీ సరిగ్గా కనుక్కొచ్చారా?"

"అన్నీ బాగున్నాయి కమలా! కాని...."

"లిటిగేషన్ ఏదైనా పెట్టారేమిటి నాన్నా?"

"అవును! అల్లుడు అలిగి అలకపాన్పు ఎక్కినప్పుడు మనం అతని కోర్కె తీర్చాలిట. అదేమిటా అని నా ఆలోచన...."

"ఈ కాలంలో కూడా ఏమిటి నాన్నా ఈ చాదస్తాలు?" చిరాకుగా అన్నాడు రమేష్.

"లంచం ఇవ్వందే మంచం దిగనని....ఎక్కనని....ఏమిటివన్నీ? అర్థం లేనివి. అవసరం లేనివి? ఎవరు కనిపెట్టారివన్నీ?"

'ఉద్యోగస్థుడై, తన కాళ్ళ మీద తను నిలబడగల్గి కూడా పిల్లనిచ్చిన మావగారి డబ్బుతోనే తన అవసరాలు తీర్చుకోవాలని ఆలోచించేవాడు ఏం మగవాడు? అలాంటి పెళ్ళికొడుకు వ్యక్తిత్వం ఎలాంటిది?' అమరేంద్ర గురించి ఆలోచిస్తూ, అనుకున్నది రమ్య.

"ఆ టైముకి మనకు తోచిందేదో ఇద్దాము. దాని గురించి ఇప్పట్నించే ఆలోచన ఎందుకు?" ఆయన మాటల్ని తేలిగ్గా కొట్టేసింది ఆవిడ.

వైభవంగా పెళ్ళి జరిగిపోయింది. ఒక్క కూతురని తన స్థితికిమించే ఖర్చు చేశాడు రామదాసు. దానితో మగపెళ్ళివారికి ఏ వంకా పెట్టటానికి వీలుకాలేదు. ఆనవాయితీ ప్రకారం పెళ్ళికొడుకును అలకపాన్పు ఎక్కమన్నారు.

ముందు నిరాకరించాడు అమరేంద్ర. తల్లీ, చెల్లెలు, బంధువులు బలవంతపెట్టి అతన్ని

ఒప్పించారు. అదొక వేడుక. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఆ ముచ్చట తీరుతుందని ముసలమ్మలందరూ వాళ్ళ సరదా కోసం అతన్ని కాసేపు అలగమన్నారు.

కన్యాదానం చేసిన నేరానికి, వాడుక ప్రకారం కమలమ్మ రామదాసు – అల్లుణ్ణి బతిమలాడారు. అమరేంద్రకు చాలా సిగ్గుగా వుంది.

"నాకేమీ వద్దండీ" అన్నాడు నెమ్మదిగా.

కొడుకు అలా మాట్లాడటం అమరేంద్ర తల్లికి నచ్చినట్లు లేదు.

"మావాడు మీతో చెప్పటానికి బిడియపడ్తున్నాడు అన్నగారూ....!"

"అమ్మా!" మధ్యలో వారించాడు అమరేంద్ర. ఆవిడ అదేమీ లక్ష్యపెట్టకుండా.... "మా అమరేంద్ర ఎప్పట్నించో స్కూటరు కోసం సరదాపడ్తున్నాడు. అదొక్కటి మీరు కొనిస్తే బాగుంటుంది. మీ కూతురూ, అల్లుడేగా దాని మీద తిరిగేది?" అంటూ, ఇంకెవరూ ఆ స్కూటరు ఎక్కరని భరోసా ఇచ్చింది.

ఆయన నవనాడులూ ఒక్కసారిగా క్రుంగిపోయాయి. తీర్చగలనన్న ధైర్యంతో ఇప్పటికే నాలుగువేలు అప్పు చేశాడు. మళ్ళీ ఇప్పుడు స్కూటరా?

"బాబూ! స్కూటరు మీకంత సరదా అయితే వచ్చే సంవత్సరం కొనిపెడతాను. ఇప్పటికి నాకు తోచిందేదో ఇస్తాను. దయచేసి మీరు అలకపాన్పు దిగండి." నీరసంగా అన్నాడు. అమరేంద్రకు ఈ పరిస్థితి చాలా చిన్నతనంగా అసహ్యంగా వుంది. రామదాసును బాధ పెడ్తున్నందుకు సిగ్గుపడి చప్పున మంచం దిగబోయాడు. చటుక్కున చెయ్యి అడ్డం పెట్టింది అతని తల్లి.

"కొనిస్తారురా! అప్పుడే కోపం తెచ్చుకొని ఎటూ వెళ్ళిపోకు." నవ్వింది ఆవిడ. తల్లి నవ్వు చూస్తే అతనికి చిరాకేసింది.

"మీరు స్కూటరు కోసం డబ్బివ్వక తప్పదు అన్నగారూ! మీరు ఎంత త్వరగా మీ అల్లుడి కోరిక తీరుస్తే అంత మంచిది. లేదంటే.... మీ అమ్మాయి కాపరానికి రావటం ఆలస్యమవుతుంది మరి." జరగబోయేదేమిటో చూచాయగా చెప్పింది ఆవిడ.

ఉలిక్కిపడ్డారు ఆడపిల్లనిచ్చుకున్న వాళ్ళు.

"వద్దమ్మా. అంతమాట అనకండి. ఇప్పుడే తీసుకొస్తాను." అప్పటికే ఆయన కళ్ళల్లో నీరు తిరిగింది. 'డబ్బు చూసి చేసే కాపురాలు ఎంత వరకు నిలుస్తాయి?'

కమలమ్మ వెనకనించి పిలుస్తున్నా వినిపించుకోకుండా రామదాసు అక్కడ్నించి వెళ్ళిపోయాడు. కన్యను దానంగా తీసుకొని యాచకుడైన పెళ్ళికొడుకు మళ్ళీ వీరముష్టిలా ఈ స్కూటరు అడగటమెందుకో అర్థం కాలేదు రమేష్‌కు. బావగార్ని ఒకసారి చూసి తల్లి చేయి పుచ్చుకొని బయటికి నడిచాడు.

దోషిలా తలవంచుకున్నాడు అమరేంద్ర.

పెళ్ళికి వచ్చిన వాళ్ళందర్నీ అప్పు అడిగాడు రామదాసు. దొరకలేదు. డబ్బుకోసం ఎవర్ని ఎంత బ్రతిమిలాడినా పని జరగలేదు.

అల్లుడు అలకపాన్పు దిగాలన్నా, రమ్య అత్తవారింటికి వెళ్ళాలన్నా ఇల్లు తాకట్టు పెట్టటం కంటె ఆయనకు మరో మార్గం లేకపోయింది.

అప్పుడే వచ్చిన పోస్టులో తనకొచ్చిన గ్రీటింగ్స్ చూస్తున్న రమ్య చివర్లో చింపిన కవరు చూస్తూనే ఆలోచనలో పడింది.

"ఏమిటక్కా అది?" రమ్య ముఖంలో మారుతున్న భావాలను గమనించి అడిగాడు రమేష్.

"ఈ మధ్య ఇంటర్వ్యూకి వెళ్ళొచ్చాను చూడు! వాళ్ళు స్టెనోగా జాయినవమని ఆర్డర్సు పంపించారు. రేపే చేరాలి" కొంచెం దూరంలో కూర్చున్న తల్లి కూడా విన్పించాలని పెద్దగా అన్నది రమ్య.

---

"గృహము యొక్క సౌభాగ్యము, అందము గృహిణీమీదనే ఆధారపడియున్నది. గృహమును స్వర్గతుల్యముగ చేసినను కష్టములపాలు చేసినను గృహిణిదే బాధ్యత."

—జాస్తి సీతామహాలక్ష్మీదేవి

"ఉపవాసమనునది దీక్షలలో నొకటి. ఆత్మతేజముద్దీపింప జేసికొనుటకును, పరమేశ్వరుని సాంగత్యమునకును, ఆదయామయుని కరుణబడయుటకుగాను, ఉపవాసదీక్ష–తగిన సాధనము."

—టి. సీతాలక్ష్మి

---

"ఇంక ఇప్పుడెందుకమ్మా ఆ ఉద్యోగం? ఆ కాగితం అవతల పడెయ్యి!" అని రమ్యతో చెప్పి "రారా రమేష్! నాన్నగారు డబ్బు తీసుకొచ్చినట్లున్నారు. విడిదికి వెళ్ళొద్దాము" అంటూ రమేష్‌ని వెంట తీసుకొని ఆమె విడిదికి వెళ్ళింది.

ఏదో చెయ్యాలన్న ఆరాటం, ఏమీ చెయ్యలేనేమోనన్న ఆవేదనతో రమ్య ముఖం చిన్నబోయింది.

రామదాసును చూసిన పెళ్ళికొడుకు తల్లి ముఖం కొత్త కరెన్సీ నోటులా కళకళలాడింది.

"రండి! రండి! ఇప్పుడే మా అబ్బాయితో మీ మాట అంటున్నాను. మాటలోనే వచ్చారు." దాచలేని సంతోషంతో ఆహ్వానించింది ఆవిడ.

ఏ నేరమూ చెయ్యనివాణ్ణి జైల్లో తోసేసినట్టుగా ఊపిరి ఆడటం లేదు అమరేంద్రకు. రమ్య తన గురించి ఏమనుకుంటున్నదోనని అతని మనసులో ఆందోళనగా ఉంది. మామగారి డబ్బుతో మనసు తీర్చుకుంటున్నాడని రమ్య అనుకుంటే అది అతను భరించలేనట్లుగా సిగ్గుపడ్తున్నాడు.

ఇన్నాళ్ళు అపురూపంగా గుండెల్లో పెంచుకున్న తమ సిరిమల్లెని కన్నీళ్ళతో హృదయ భారంతో అమరేంద్రకు అప్పగించారు రమ్య తల్లిదండ్రులు.

"రమ్యని నా ప్రాణంగా చూసుకుంటాను" బాధ్యత తీర్చుకొని బాధపడుతున్న అత్తగార్ని చూడలేక మామగారితో అన్నాడు పెళ్ళికొడుకు.

తనవాళ్ళను వదలలేక నిస్సహాయంగా ఏడుస్తున్న రమ్యను చూస్తుంటే జాలి, ఆత్మీయతా కలబోసిన భావమేదో అమరేంద్రలో కల్గింది.

అంత దుఃఖంలోనూ మెల్లగా తలెత్తి అమరేంద్ర వేపు చూసింది రమ్య.

అతను చిరునవ్వుతో రమ్య వంక చూసి తన చేతిలోని ఆమె చేతిని ఆప్యాయంగా, ధైర్యం చెబుతున్నట్లుగా నొక్కాడు.

అదేమీ గమనించనట్లు తన చేతిని మెల్లగా విడిపించుకొని అతనితో అన్నది.

"మీరు ఏమనుకోనంటే ఒక మాట...."

ఏమిటన్నట్లుగా అందరూ రమ్య వంక కుతూహలంగా చూశారు. చెప్పమన్నట్లుగా తలూపాడు అమరేంద్ర.

కమలమ్మ, రామదాసు కంగారు పడ్డారు.

ఉద్యోగ విషయం ప్రస్తావిస్తుందేమోనని వాళ్ళకు లోలోపల భయంగా వుంది. మధ్యాహ్నం

నుంచి నచ్చచెప్పిందంతా గాలికి వదిలేస్తుందేమోనని వాళ్ళు ఆందోళనగా చూశారు రమ్యను.

తల్లితండ్రుల భయాన్ని నిజం చేసింది రమ్య.

"మా నాన్నగారు ఇంతవరకూ దాచినదంతా మన పెళ్ళికోసం ఖర్చుచేశారు. ఇప్పుడు ఇల్లు కూడా తాకట్టుపెట్టి మీ సరదా తీర్చారు. మా నాన్న గార్ని ఈ బాధల్లో వదిలేసి నేను రాలేను. అప్పు చెయ్యటానికి బాధ్యురాల్నయిన నేను అప్పు తీర్చే బాధ్యతలో పాలుపంచుకుంటాను. నా కోరికకు వీలుగా నాకు ఉద్యోగమొచ్చింది. అందుకని దయచేసి మీరు నాకు ఉద్యోగంలో చేరే అవకాశాన్ని ఇస్తే, త్వరలో అప్పు తీర్చి అత్తవారింటికి వస్తాను." గబగబా చెప్పేసింది.

క్షణంసేపు ఎవరికీ ఏమీ అర్థంకాలేదు. అర్థం అయ్యాక ఏం మాట్లాడాలో తోచక, అమరేంద్ర చెప్పే జవాబు కోసం ఎదురుచూస్తూ నిలబడ్డారు.

"బాబూ! రమ్య చిన్నపిల్ల. ఆవేశమేకాని ఆలోచన లేని పసిపిల్ల. దాని మాటలు పట్టించుకోకు." అమరేంద్ర చేతులు పట్టుకున్నాడు రామదాసు.

"క్షమించండి. నేను రమ్య మాటలు పట్టించు కుంటున్నాను."

ఆడపెళ్ళివారు తెల్లబోయి అతనివంక చూశారు.

"రమ్య మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. మా పెళ్ళికి మీకు చాలా ఖర్చయింది. అది చాలదన్నట్లు స్కూటరు కోసం మిమ్మల్ని కష్ట పెట్టాను. చిన్నవాడైన రమేష్ ముఖంలో కూడా నాపట్ల కోపం కన్పించింది. కాని తెగించలేక పోయాను. రమ్యకున్న చొరవ నాకు లేకపోయింది. అందుకని నన్ను మన్నించి మరోలా భావించకుండా నేను చెప్పేదానికి మీరు ఒప్పుకోవాలి."

ఏమిటన్నట్లుగా చూశారు రామదాసుగారు.

"మీరు తెచ్చిన డబ్బు వెంటనే ఇచ్చేసి ఇంటిని తనఖా నుంచి విడిపించేయండి. మీరిచ్చిన నాలుగువేలు రమ్యకిచ్చేస్తాను. ఈ ఆలోచన ముందే రానందుకు నాకు చాలా సిగ్గుగా వుంది. ఏం అమ్మా నీకు అంగీకారమేనా?" తల్లివైపు తిరిగి అడిగాడు అమరేంద్ర.

"నీయిష్టం నాయనా" అందావిడ ముభావంగా.

రమ్య నవ్వుతూ అమరేంద్రను చూసింది.

యువతరం ప్రారంభిస్తున్న నూతన శకాన్ని అందరూ మనసులోనే ఆశీర్వదించారు. □

ఇంట్లోకి అడుగుపెడ్తూనే ఆకర్షించేది డ్రాయింగ్ రూమ్. దీని అలంకరణ విషయంలో గృహిణి కాస్త శ్రద్ధ వహిస్తే, 'ఇంటిని చూసి ఇల్లాలిని చూడు' మనే సామెత విషయంలో ఫస్టు మార్కులు తెచ్చు కొంటుంది.

నేనిప్పుడు క్రొత్తరకం 'డెకరేటివ్ పీస్'ను గురించి చెబుతాను. ఇదికాస్త శ్రమతో కూడుకున్న పని అయినా, గదిని ప్రకృతి సౌందర్యంతో నింపుతుంది.

తాటిచెట్టు ఉపయోగాలలో ఇదొక క్రొత్త పద్ధతి. మనవైపు తాటిచెట్లు బాగానే వుంటాయి కాబట్టి దీనిని సులభంగానే చేసుకోవచ్చును.

క్రిందనుండి పైవరకు సమంగా వున్న తాటి చెట్టును నొక్కులు పడకుండా జాగ్రత్తగా కోయించాలి. మన ఫర్నిచర్‌కు సరిపడేలా రెండు పాకెట్ స్టాండ్స్, నాలుగు సైడ్‌స్టూల్స్ రంపంతో, క్రింద గోనెలు వుంచి కోయించాలి. పాకెట్స్ మనకు కావలసిన సైజు, షేప్‌లలో ఎన్ని కావాలను కుంటామో ముందే గుర్తు వుంచుకుని కోయించాలి. ఒకటిన్నర అడుగు పొడవు ముక్కలు సైడ్‌స్టూల్-కమ్-మోడాకుగాను కోయించాలి.

ఈ ముక్కలన్నింటినీ సుమారు 20 – 25 రోజులు మంచి ఎండలో ఆరనివ్వాలి. నల్లరంగు పెయింట్‌లో తెలుపు కలిపితే బూడిదరంగు వస్తుంది. దీనిలో 'తిన్నర్'ను కలిపి, వీటిచుట్టూ పెయింట్ చేస్తే సహజమైన అందం అలానే వుంటుంది. దీనికి ఒక పూత చాలు కాబట్టి పెయింట్ ఎక్కువ పట్టదు. ఈ ముక్కలకు పైన, క్రింద. పాకెట్స్‌కు–తెల్లరంగు మూడుమార్లు వేస్తేగాని పట్టదు. దానికి మాత్రం ఎక్కువ పెయింట్ కావాలి.

సహజంగా వుండాలనుకుంటే, క్రింద, పైనా అలానే వుంచెయ్యాలి. కాదు కూడదనుకుంటే పైన మాత్రం ప్లయివుడ్ ముక్కలు అమర్చుకోవచ్చు. సైడ్‌స్టూల్స్‌కు కుషన్స్ పెడ్తే మోడా అవుతుంది. ఇవి ఏనుగు కాళ్ళలాగ వుండి, అందంగా వుండటమే గాక, ఒకేరకంగా ఉంటాయి! ఫోటో చూస్తే వివరాలు బాగా తెలుస్తాయి. ఈ ముక్కలు బాగా ఎండడం ముఖ్యం. వీటిని కోయించటానికి వడ్రంగి అవసరమైనా, రంగు మనమే పూసుకో వచ్చును. అందమైన బొమ్మలు – ముఖ్యంగా పక్షుల్లాంటివి ఈ పాకెట్స్‌లో వుంచితే క్షేమంగా కనిపించడమేగాక సహజత్వంతో ఉట్టిపడతాయి!

—మంగళా కందూర్

